## వేంకటగిరి వార్తలు.

(మా స్వంత విలేఖరి.)

---

### పోలేరమ్మ జాతర.

---

ఈ గ్రామమున ప్రతిసంవత్సరమున్ను గ్రామశక్తియగు పోలేరమ్మ జాతర జరుగుచుండును. యీ జాతరకు షుమారు నాలుగువేల మేకలు, పొట్టేళ్లు, దున్నపోతులు వగైరాలు బలియిచ్చుట కలదు. సుమారు 4, 5 సంవత్సరముల క్రిందట దున్నపోతులను నరుకుట లేదని అధికార్లు సమ్మెకట్టుగా దున్నపోతులను నరుకుట మానివేసిరి. యీ సంవత్సరం దక్షిణ ఇండియా జీవరక్షా సంఘము వారు మద్రాసునుండి జాతరకు ముందుగ యీ గ్రామమునకు వచ్చి జీవహింస చేయుట నీచకార్యమని గీతములను భజనలు చేయుచు ఉపన్యాసములుగా చెప్పిరి. ఆ సమాజము వారికంటె పైన సౌయుంపరవ వారుగాను వీధులలో చప్పటచప్పట జీవహింసచేసెడి కలుగు చెడుగులను విపులముగా ఉపన్యసించిరి. స్థానికులు పైన్ను ఉపాధ్యాయులైన జానకి రామయ్యగారు బలుసూరి రాంబత్తయ్యగారు, మొదలగు ప్రముఖులు యీ ప్రచారమునకెంతయు తోడ్పడిరి. ఈ ప్రచార ఫలితముగా వేలకొలది జీవములు రక్షింపబడినవి. దీనికి దక్షిణ ఇండియా జీవరక్షణ సమాజము వారెంతయు వందనీయులు.

వెంకటగిరి కుమారరాజాగారి పాకశాల తిరుమలశెట్టి రామబ్రాసునకు నెల 1-కి అయిదు రూపాయల జీతమును హెచ్చించినారట! జీవకారుణ్య సమాజమువారు సలహాను వినక జాతరలో పొట్టేళ్ళను చంపినందుకేనా?

టాకీసుహాల్ వేలం.

రాజావెంకటకుమార కృష్ణయాచేంద్రుల కో ఆపరేటివ్‌పల్లె పాలకొండా సర్రం అమరగ్రాసము లను, రెండు బంగాళా తోటనున్న కోర్టువారి వలన వేలంవేయబడగా ఏలూరు వాస్తవ్యులు తమ్మన మాణిక్యంగారు రు 60,100 పాటపెట్టిరి.

తంజావూరు బ్రాహ్మణేతర సభకు ప్రతినిధులు.

తంజావూరు బ్రాహ్మణేతర మహాసభకు వెంకటగిరి యొక్కటియు ఉద్యోగులను వారి యిలాకా వారును 30 మంది ప్రతినిధులు పోయినట్లు తెలియుచున్నది.

హరిజనులు.

వెంకటగిరికి చుట్టుప్రక్కల పల్లెలలో యుండు అస్పృశ్యులు కొన్ని సంవత్సరములుగా పశుమాంసము వీక్షించి తోడివారలకు మార్గదర్శకులుగా నున్నారు.

---


మంచితరుణము మరచిపోకుడు!! త్వరపడుడు!!!

మా ఖాతాదారుల యొక్కయు, జనసామాన్యము యొక్కయు లాభము కొఱకు

ఇదే ప్రకటన! మరి ప్రకటింపబడదు!!

# దీపావళి తగ్గింపు ధరలు.

మా ఖాతాదారులకును, సామాన్య జనులకును లాభసాటిగా నుండునటుల యోచించి ప్రతిసంవత్సరమున్ను యొక నెలదినములు మాత్రము ధరలుతగ్గించి ఔషధములు విక్రయించుచుండుట అందరెరిగి యున్నవిషయమే. గతసంవత్సరము మకర మాసములలో ధరలుతగ్గించి యిచ్చియుంటిమి. ఈసంవత్సరం మాఖాతాదారులును, మిత్రులును, ఇంక నేకులును హెచ్చుగా దీపావళి నాటికే విక్రయముపూర్తి చేయవలయునని ఖండితముగా వ్రాసి కోరియున్నారు, కావున ఈసంవత్సరం దీపావళి వరకు అనగా 1932సం--అక్టోబరునెల 30 తేదీవరకు మాత్రము ఈదిగువకీతిని ధర తగ్గించి కేటలాగులోని కావలసిన యౌషధముల కోరిన వారికివ్వబడుచున్నవి. హెడ్డాఫీసు బరంపురంలో మాత్రముయివ్వబడును బ్రాంచీలనుండిగాని, కమీషన్ ఏంజట్లవద్ద నుండిగాని ఈధరలకు యివ్వబడవు. ఈధరలకు కాడే వారి వద్దలభింపవు. మాకేటలాగులోని మామూలుధరల ప్రకారము రూ3-0-0మూడురూపాయలు మొదలు రూ30-0-0ముప్పదిరూపాయలు విలువగల యౌషధములు యొకేసారి కొనువారికి నూటికి రూ 25-0-0 చొ॥ యున్ను, రు 30 మొదలు రు 100 లకు లోపలకొనువారికి 100-కి రూ 30-0-0 ముప్పదిరూపాయల చొ॥ యున్నధరలు తగ్గించియివ్వబడును. నూరురూపాయలకు మించిన మొత్తము యొకేసారి కొనువారుప్రత్యేకముగా వ్రాసి తెలుసుకొనవలెను. పోస్టుప్యాకింగు మొదలగుఖర్చులు కొనువారే ప్రత్యేకముగా యిచ్చుకోవలెను. యీవస్తువులు సొమ్ముగాని సగంసొమ్ముగాని ముందుగా పంపించవలెను. ముందుగా సొమ్ము పంపించని వారికి ఔషధములు వి. పి. గా ఎంతమాత్రము పంపబడవు. విశేషములు తెలిసికొనగోరువారు ఆలస్యముచేయక వ్రాసి తెలుసుకొనవలెను. దీపావళికిపిమ్మట ఇండియాలో ధరలు తగ్గించియివ్వబడదు. సెటాల్, శిలోను, జావా, మలయద్వీపముల వారికిమాత్రము నవంబరు తే15దివరకు ధరతగ్గించియివ్వబడును. త్వరపడి హెచ్చు ఆర్డరుయిచ్చువారికి మంచిలాభ ముండును.

బి. యస్ రావు బ్రదర్సు,

9 గంజాం ఆయుర్వేద ఫార్మసి, బరంపురం, గంజాం.


ముద్రాపకుడు, సంపాదకుడు, ప్రకాశకుడు:—నెల్లూరు వెంకటరామానాయుడు, జమీందారీరయితు ముద్రాక్షరశాల, గాంధీపేట్, నెల్లూరు.